గ్రీవెన్స్ సెల్‌కు వినతుల వెల్లువ

- 124 ఫిర్యాదుల్లో 84 రెవెన్యూ శాఖవే..
- ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలి
- సకాలంలో పరిష్కరించాలి
- కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి

ఖిలావరంగల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్య శారదాదేవి

ఖిలావరంగల్, జూన్ 24: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్ సెల్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వినతిపత్రాలు సమర్పించారు. కూర్చోవడానికి వసతులు లేకపోవడంతో వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొత్తం 124 దరఖాస్తులు రాగా, అందులో భూ సంబంధిత సమస్యలకు సంబంధించినవి 84 ఉన్నాయి. వరంగల్ ఇన్నర్ రింగ్‌రోడ్డు బాధితులు వంద మంది తమకు నష్టపరిహారం చెల్లించకుండానే రోడ్డును వేస్తున్నారని, నాలుగేళ్లుగా పరిహారం చెల్లిస్తామంటూ కాలయాపన చేస్తున్నారని ఖిలావరంగల్‌కు చెందిన భూ నిర్వాసితులు పాలకుర్తి సత్యం, రియాజోద్దీన్, సూర్య, వెంకటరమణ, బిల్లా శంకర్, బజ్జూరి సుశీల, విజయ, రాజమణి, తహరాబేగం, నసీం సుల్తానా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాగ్‌పూర్ నుంచి వరంగల్ మీదుగా విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే బాధిత రైతులు వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. జక్కలొద్దికి చెందిన మహిళ తనకున్న 8 ఎకరాలు కబ్జా చేశారని ఫిర్యాదు చేసింది. ఎస్సీ కార్పొరేషన్‌లో రుణం మంజూరైనా మూడేళ్లుగా డబ్బులు ఇవ్వకుండా తిప్పుతున్నారని రెండు కాళ్లు సరిగా పనిచేయని ఎర్ర యాకయ్య ఫిర్యాదు చేశాడు. మైనారిటీ ఆడబిడ్డలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నయీమోద్దీన్ ఫిర్యాదు చేశాడు. చెరువు శిఖం భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని నర్సంపేట మండలం గురిజాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సున్నపు భిక్షపతి ఆధ్వర్యంలో మత్స్యకార్మికులు వినతిపత్రం ఇచ్చారు. 290 ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువులో చేస్తున్న వెంచర్ పనులను నిలిపివేయాలని తెలిపారు. చెరువుపై 350 కుటుంబాలు ఆధారపడి ఉన్నట్లు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ మొదటి సంవత్సరం సీట్లను భర్తీ చేయాలని ఏబీఎస్ఎఫ్, పీడీఎస్యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు బొట్ల నరేశ్, గుర్రం అజయ్, పార్థసారథి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సత్యశారాదాదేవి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను మానవతా దృక్పథంతో సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఆర్డీవో కృష్ణవేణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

నర్సంపేట : సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి అన్నారు. సోమవారం నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. వార్డులను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో నిల్వ ఉన్న మందులపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రోగుల సంఖ్య ఎక్కువగా ఉండి బెడ్స్ తక్కువ ఉన్న విషయాన్ని తెలుసుకున్నారు. అత్యవసరంగా వచ్చిన రోగులను ఆస్పత్రిలో చేర్చుకుని చికిత్స చేసి పంపించాలని కోరారు. ప్రసవాలకు వచ్చే మహిళలకు తగినవిధంగా వైద్యం చేయాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని తెలిపారు. నర్సంపేటలోని డయాలసిస్ సెంటర్‌లో జిల్లాలోని రోగులందరూ వచ్చేలా చూడాలని సూచించారు. డయాలసిస్ విభాగంలో డయాలసిస్ రోగుల వివరాల రికార్డులను పరిశీలించారు. గైనిక్, పీడియాట్రిక్, డయాలసిస్, జనరల్ వార్డుల్లో తిరుగుతూ చికిత్సలు అందుతున్న తీరును రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీ గోపాల్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు తగవు..

నర్సంపేట : నర్సంపేట పట్టణం మాధన్నపేట రోడ్డు రెండో వీధిలో రోడ్డు ఆక్రమించి ప్రహరీ, మెట్లు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పొదిల రాంచందర్, మరికొందరు సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఏకాంబ్రం అనే వ్యక్తి తూర్పు వైపు రోడ్డు ఆక్రమించి మెట్లు, ప్రహరీ నిర్మించాడని, అడిగితే తనకు పర్మిషన్ ఉందని చెబుతున్నాడని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. రాజు, సావిత్ర, వసంత, రాజు, భాగ్యమ్మ, శ్యామ్, రజిత, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, నర్సయ్య, కిరణ్, సత్యం, మల్లికార్జున్, సదమ్మ ఉన్నారు.

ఫిర్యాదు చేస్తున్న నర్సంపేట వాసులు

మెడికల్ కళాశాల పరిశీలన

నర్సంపేట రూరల్, జూన్ 24: నర్సంపేట పట్టణం సర్వాపురంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ప్రతినిధులతో కలిసి సోమవారం కలెక్టర్ సత్యశారద పరిశీలించారు. కలెక్టర్ ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఉండాల్సిన మౌలిక వసతులు, భవన నిర్మాణం పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. ఎన్ఎంసీ ఇన్‌స్పెక్షన్ పూర్తయిన నేపథ్యంలో మెడికల్ కళాశాల నిర్వహణ కోసం త్వరలో అనుమతులు రాగానే తరగతులు ప్రారంభిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ కిషన్‌నాయక్ తెలిపారు.

నేడు రాయపర్తిలో కరెంట్ బంద్

రాయపర్తి, జూన్ 24: వర్ధన్నపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ కన్నరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సింగిల్ ఫేజ్ మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. మండల ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

కాశీబుగ్గలో చోరీ

రూ.5 లక్షల నగదు, 10తులాల బంగారం అపహరణ

కాశీబుగ్గ, జూన్ 24: నగరంలోని కాశీబుగ్గ వివేకానందకాలనీలో ఆదివారం తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. స్థానికంగా నివసిస్తున్న గుండు సదానందం లలితా ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తున్నాడు. ఈనెల 20న కుటుంబ సభ్యులతో సహా తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం తీర్థయాత్రలకు వెళ్లి సోమవారం ఇంటికి వచ్చాడు. తాళం పగులగొట్టి బీరువాలోని రూ.5లక్షల నగదుతోపాటు 10తులాల బంగారం చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపాడు. విషయం తెలిసిన వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, ఇంతేజార్‌గంజ్ సీఐ శివకుమార్, క్లూస్ టీమ్‌తో సహా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయానికి ఏసీ బహూకరణ

గీసుగొండ, జూన్ 24: మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి జడ్పీటీసీ ధర్మారావు రూ.40వేల విలువగల ఏసీని బహూకరించారు. గతంలో ఆలయ రాజగోపురం ముందు ఏనుగు విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ చైర్మన్లు లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నాగేశ్వర్‌రావు, బీ ప్రకాశ్, జైపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: HANAMKONDA

O.S. No. 720 of 2022

Between:
Smt. Mandala Varalaxmi ...Plaintiff
AND
1. Anna Kumara Swamy
2. Kothapally Swamy ...Defendants

NOTICE

To,
Kothapally Swamy, S/o. Narsaiah, Aged 42 years, Occ: Business, R/o. H.No.3-13, Mogilicherla Village, Geesugonda Mandal, Warangal District **(Defendant No.2)**

Take notice that the plaintiff herein filed the above suit for recovery of money, against you. Earlier notices sent to you were not served on you and returned as un-served, so the above suit is posted to 12-07-2024 for your appearance. So be present either personally or through an advocate on the above date before the above Hon'ble Court, at 10.30 AM, failing which the matter will be determined in your absence by way of ex-parte.

//BY ORDER OF THE COURT //
Sd/- **K.NARSIMHA RAO,** B.A., L.L.M., I.R.P.M.,
K.INDIRA.N. RAO, M.A., L.L.M.,
Advocates, Subedari, HNK. Cell: 9849138909.
narsimharaokakirala@.gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ వరంగల్ CBOలో పని చేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. NGO's లో CBOలలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qly: Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 9959209627.
NTW-00

లీజు / కిరాయి

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర || 9502879612.
KMM_11687

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

గర్భిణులకు వైద్య పరీక్షలు చేయాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

గిర్మాజీపేట, జూన్ 24: గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు ఇవ్వాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో ఎంసీహెచ్ కిట్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ దవాఖానలకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడొద్దని చెప్పాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు మాట్లాడుతూ 30 ఏండ్లు పైబడిన వారిని అసంక్రమి తవ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇవ్వాలని సూచించారు. అనిల్‌కుమార్, ప్రకాశ్‌రెడ్డి, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

రుద్రగూడెంలో శుభ్రం చేసిన డ్రెయినేజీ

నల్లబెల్లి, జూన్ 24 : మండలంలోని గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టారు. డ్రెయినేజీల్లో చెత్త, పిచ్చి మొక్కలు పేరుకుపోగా ప్రజలు రోగాల బారిన పడుతుండడంతో 'ఎక్కడి చెత్త అక్కడే' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ స్పందించి జిల్లా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. దీంతో ఎంపీవో కూచన ప్రకాశ్ మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టడంతోపాటు డ్రెయినేజీల్లో చెత్త, పిచ్చి మొక్కలు, మురుగు మట్టి తొలగింపజేశారు.

తుమ్మచెట్లు నరికినవారిపై చర్యలు తీసుకోవాలి

నెక్కొండ, జూన్ 24: మండలంలోని పెద్ద కొర్పోలు చెరువుకట్టపై తుమ్మచెట్లను నరికేసిన ఎంపీటీసీ కర్ర సుకన్య, భర్త చెన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు సోమవారం గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. మేకలు, గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ తుమ్మచెట్ల విక్రయాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో తీర్మానం లేకుండా ఎంపీటీసీ తుమ్మచెట్లను రూ. 25 వేలకు అమ్ముకున్నారని తెలిపారు. గొర్రె లు, మేకల మేతకోసం తుమ్మచెట్లను నరకొద్దని స్థానిక గొల్ల, కురుమలు అభ్యంతరం చెప్పినా ఎంపీటీసీ భర్త దుర్భాషలాడుడారని పేర్కొన్నారు. దీనిపై తహసీల్దార్, ఎస్సై, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గొల్ల, కురుమల నాయకులు గడ్డల సతీశ్, దయ్యాల ఐలయ్య, దయ్యాల వెంకన్న, దయ్యాల భిక్షపతి, కొమురయ్య, బోయిని కట్టయ్య, బుడుకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

గిర్మాజీపేట, జూన్ 24: నగరంలోని 29వ డివిజన్‌లోని రఘునాథకాలనీ, ఓఎస్‌నగర్ గుడిసెవాసులకు పట్టాలివ్వాలని 29వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, స్థానిక ప్రజలు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఈనెల 28న సీఎం రేవంత్‌రెడ్డి రివ్యూ మీటింగ్‌లో గుడిసెవాసుల పట్టాల అంశంపై చర్చిస్తానని తెలిపారు. స్థానికులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

జేడీఎం మల్లేశంకు వినతిపత్రం ఇస్తున్న చాంబర్ ప్రతినిధులు

కాశీబుగ్గ, జూన్ 24: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. సోమవారం మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయంలో జేడీఎం మల్లేశం, డీఎంఓ పాలకుర్తి ప్రసాద్‌రావు, కార్యదర్శి ధరావత్తు రెడ్డినాయక్‌తోపాటు చాంబర్ ప్రతినిధులు, వివిధ సెక్షన్ల కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యార్డుల్లో పారిశుధ్య పనులు సక్రమంగా చేయకపోవడంతో అనారోగ్యపాలు అవుతున్నారని తెలిపారు. వైఫై లేకపోవడం వల్ల ఆన్‌లైన్ ఇంటిగ్రేటెడ్ వేయింగ్ మిషన్లు, పీవోఎస్ మిషన్లకు బ్లూటూత్ నెట్‌వర్క్ పనిచేయక రైతులు సరుకు తూకం వేయడంలో జాప్యమవుతోందని తెలిపారు. అదనంగా పీఓఎస్ యంత్రాలు కొనుగోలు చేయాలని కోరారు. సీసీ కెమెరాలు పని చేయక రైతుల సరుకులు, వ్యాపారుల సరుకులకు భద్రత లేదని తెలిపారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేక రైతులు, కార్మికులు, మహిళా కార్మికులు ఇబ్బందుల పాలవుతున్నాయని పేర్కొన్నారు. యార్డుల్లోని షెడ్లలో తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. మార్కెట్ చుట్టుపక్కల కోల్డ్ స్టోరేజీలు, పల్లి, పసుపు, మిర్చి మిల్లులు, పత్తి టీఎంసీలకు రైతుల సరుకును రవాణా చేసేందుకు రోడ్లు సక్రమంగా లేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త రోడ్లు వేయాలని కోరారు. ఈ సమస్యలన్నీ మార్కెటింగ్ శాఖకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. వాటిలో కొన్ని ప్రపోజల్స్ పెట్టామని, మిగతావి మార్కెటింగ్‌శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని జేడీఎం తెలిపారు.

సివిల్స్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ

ఖిలావరంగల్, జూన్ 24: సివిల్ సర్వీసెస్ ప్రవేశ పరీక్ష ఉచిత శిక్షణ కోసం ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీసీఈ, పీడబ్ల్యూడీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పీ భాగ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ లేదా ప్రొఫెషనల్ డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రులకు వార్షిక ఆదాయం రూ.3లక్షలు మించొద్దని తెలిపారు. పది నెలల పాటు రెసిడెన్షియల్ విధానంలో కోచింగ్ ఇస్తారని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష వచ్చే నెల 21న ఉదయం 10.30 నుంచి 1.30 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నంబర్ 040-23546552, 8121 626423 సంప్రదించాలని సూచించారు.

ముంపు నివారణకు ప్రణాళికలు

ఖిలావరంగల్, జూన్ 24: ముంపు నివారణకు పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ముంపు నివారణ కోసం చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. గ్రామ, మండలాల వారీగా రహదారులు, మైనర్ ఇరిగేషన్ పనుల నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ, మున్సిపాలిటీ, నీటిపారుదల, విపత్తు నివారణ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదల సమయంలో సమన్వయంగా పనిచేస్తూ ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ ఈసీవో రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

గీసుగొండ, జూన్ 24: రైలు ఢీకొని వృద్ధురాలు మృతిచెందిన ఘటన గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం రైల్వేగేట్ వద్ద సోమవారం ఉదయం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గట్టికొప్పుల ఎల్లమ్మ(73) చిన్న కొడుకు రాంబాబు ఇంటి నుంచి పెద్ద కొడుకు రమేశ్ ఇంటికి వెళ్లేందుకు రైలు పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు రాంబాబు ఫిరాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబానికి బీజేపీ పరకాల ఇన్‌చార్జి కాళీప్రసాద్‌రావు పరామర్శించారు.

పాఠ్య పుస్తకాల పట్టివేత

నర్సంపేట, జూన్ 24: నర్సంపేట వంగల్‌రోడ్డులోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తుండగా అధికారులకు ఫిర్యాదులు రావడంతో సీజ్ చేశారు. నర్సంపేటలోని ఎమ్మార్వీ కార్యాలయంలోని అధికారులు పరిశీలించగా వివిధ తరగతులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. వాటిని సీజ్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యార్థి సంఘం నాయకుడు సుభాష్ ఉన్నారు.

ఇద్దరికి ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డులు

నర్సంపేట రూరల్/నెక్కొండ, జూన్ 24: వాస్తు జ్యోతిష్య పండితులు కారంపూడి కృష్ణమూర్తి, నెక్కొండకు చెందిన శ్రవణ్‌శాస్త్రి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డులు అందుకున్నారు. నర్సంపేట మండలం కమ్మపల్లికి చెందిన కృష్ణమూర్తి వాస్తు సేవలకు, నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బూరుగుపల్లి శ్రవణ్‌శాస్త్రి వేద జ్యోతిష శాస్త్రంలో సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ వైదిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ సంస్థ ఢిల్లీలో ఆదివారం రాత్రి ఈ అవార్డును ప్రదానం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

రాయపర్తి, జూన్ 24: నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ దిష్టిబొమ్మను సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భరత్‌వీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువత, నిరుద్యోగులపై కపట ప్రేమను చూపుతోందని తెలిపారు. మద్యంపై ఉన్న ప్రేమ విద్యపై లేదని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని విమర్శించారు. 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మంచాల సుమన్, శ్రావణ్‌కుమార్, సందీప్, రాకేశ్, భాస్కర్, రాజు, సిద్దార్థ్, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘాల సంబురాలు

కాశీబుగ్గ, జూన్ 24: ప్రభుత్వం చేనేత, జౌళిశాఖ, టెస్కో ఎండీగా ఐఏఎస్ శైలజా రామయ్యర్‌ను నియమించినందుకు సోమవారం కొత్తవాడలోని పలు చేనేత కార్మిక సంఘాల నిర్వాహకులు సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచి పటాకులు కాల్చారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి కొండా సురేఖ, కార్పొరేటర్ నరేంద్రకుమార్, వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మాఫియా చేతిలో విద్యారంగం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు

ఖిలావరంగల్, జూన్ 24 : కేంద్రంలోని మోదీ పాలనలో విద్యారంగం పూర్తిగా మాఫియా చేతుల్లోకి వెళ్లిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు టీ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం శివనగర్‌లోని తమ్మెర భవనంలో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీలతో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చేస్తున్నా కేంద్రం నోరు విప్పడం లేదన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. ధరలను నియంత్రించాలని ఈనెల 26న దేశ వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎం రవి, పీ రమేశ్, షేక్ భాష్‌మియా, రవీందర్, శంకరయ్య, శరత్, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల ఫారం నిర్మాణాన్ని ఆపివేయాలి

రాయపర్తి, జూన్ 24 : మండలంలోని పన్యానాయక్ తండా వాసులు కోళ్లఫారం నుంచి తమను రక్షించాలని సోమవారం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని కోరారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల కార్యాలయంలో ఎమ్మెల్యేను గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా తండాలో కోళ్లఫారం నిర్మిస్తున్నారని, దీంతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. మాజీ సర్పంచ్ వెంకట్రాం, ఎంపీటీసీ క్రాంతి, డాక్టర్ రాజారాం నాయక్, దేశీరామ్, కిషన్‌నాయక్, లక్పతినాయక్, శంకర్‌నాయక్, బాలాజీ, జవహర్‌లాల్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు వెంటనే అందించాలి

ఎంసీపీఐ(యూ), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రాల అందజేత

నర్సంపేట రూరల్/చెన్నారావుపేట, జూన్ 24: పంట రుణాలు వెంటనే అందించాలని కోరుతూ ఎంసీపీఐ(యూ), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట, చెన్నారావుపేట తహసీల్దార్ల కార్యాయాల్లో వినతిపత్రాలు అందించారు. నర్సంపేటలో ఏఐకేఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు సదానందం, ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి మాట్లాడారు. ప్రభుత్వం రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేసి, కొత్త రుణాలు ఇస్తామని ప్రకటించి ఇవ్వడం లేదన్నారు. ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్, అనుమాల రమేశ్, గుర్రం రవి, కే నర్సింహస్వామి, అచ్చనాయక్, శ్రీనివాస్, యాదగిరి ఉన్నారు. చెన్నారావుపేటలో ఎంసీపీఐ(యూ) మండల ప్రధాన కార్యదర్శి జన్ను రమేశ్ మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించాలని కోరారు. చెన్నారావుపేట, పాపయ్యపేట శివారులోని పాకాల వాగుపై వంతెన నిర్మించాన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

కాశీబుగ్గ, జూన్ 24: గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ పైడి